జోరుగా క్రయవిక్రయాలు

- క్వింటా రూ.2,629ధర పలికిన ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం

జడ్చర్ల, ఏప్రిల్ 25: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు జోరుగాసాగాయి. గురువారం ఆర్ఎన్ఆర్ రకం ధాన్యానికి అత్యధికంగా క్వింటా రూ.2,629 ధర పలికింది. మార్కెట్‌కు ధాన్యం, వేరుశనగ, మొక్కజొన్న, ఆముదాలు, రాగులు విక్రయానికి తెచ్చారు. 3,545క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం అమ్మకానికి రాగా, గరిష్ఠంగా క్వింటా రూ.2,629, కనిష్ఠంగా రూ.2,009, మధ్యస్తంగా రూ.2,159 ధర పలికింది. 53 క్వింటాళ్ల హంసరకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.2,126 ధర పలికింది. 34క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.6,691, కనిష్ఠంగా రూ.5,665, మధ్యస్తంగా రూ.5,665 ధర పలికింది. 20క్వింటాళ్ల ఆముదాలు అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.5,581 పలికింది. 5క్వింటాళ్ల రాగులు అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.5,581 ధర పలికింది. 582క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా, కింటా గరిష్ఠంగా రూ.2,271ధర పలికింది.

నాడు కళకళ.. నేడు వెలవెల

గతేడాది మూసాపేట మండలం నిజాలాపూర్ పెద్దవాగులో నీటితో కళకళలాడుతున్న చెక్‌డ్యాం

నేడు నీళ్లు లేక వట్టిపోయిన చెక్‌డ్యాం

ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి ప్రాధాన్యం సాగునీటి రంగానికే ఇచ్చారు. ఈ క్రమంలో దేవరకద్ర నియోజకవర్గంలోని వాగులు, వంకలపై 2017లోనే 30 చెక్‌డ్యాంలను నిర్మించారు. కేఎల్ఐ ద్వారా వాగుల్లోకి నీళ్లు వదలడంతో చెక్‌డ్యాంలన్నీ కళకళలాడాయి. దీంతో ఎడారిగా ఉన్న పెద్దవాగు పదాది పాడవునా నీటితో జీవనదిలా మారింది. అయితే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెద్దవాగు మళ్లీ ఎడారిగా మారింది. నిండుకుండలా ఉన్న చెక్‌డ్యాంలు నేడు నీళ్లులేక వెలవెలబోతున్నాయనడానికి ఈ చిత్రాలే నిదర్శనం. - మూసాపేట, ఏప్రిల్ 25

గ్రామీణ వైద్యసేవకులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామీణ వైద్య సేవకులు

మక్తల్ అర్బన్, ఏప్రిల్ 25: గ్రామీణ వైద్య సేవకులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. గ్రామీణ వైద్యసేవకుల సంఘానికి శాశ్వత భవనం కోసం స్థలం కేటాయించాలని గురువారం మక్తల్‌లో గ్రామీణ వైద్యసేవకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గ్రామాల్లో వైద్యసేవకులు ప్రథమ చికిత్స అందించడంలో ముందుంటారన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రుమాళ్ల సిద్రామేశ్వర్, గోపాల్‌రెడ్డి, రవికుమార్‌యాదవ్, ఆనంద్‌గౌడ్, తాయప్ప, సూర్యప్రకాశ్, కాజా హుస్సేన్, ఆనంద్, చక్రధర్, తిరుపతి పాల్గొన్నారు.

టాపర్లకు సన్మానం

పాలమూరు, ఏప్రిల్ 25: ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులను డీఐఈవో డా.శ్రీధర్‌సుమన్ గురువారం అభినందించారు. తన కార్యాలయంలో వారిని సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ల సమక్షంలో సన్మానించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mudhireddypally Village కి చెందిన Undekoti Bhupal S/o Sayanna, aged 41 years, Occ: Agriculture, R/o H.No.C-326, Mudhireddypally Village, Rajapur Mandal, Mahabubnagar Dist. **Applicant/ borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసి యున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY
Residential house plot No.136 in Sy.No.548/A EE extent 125 Sq. yards, situated within the limits of Mudhireddypally Village, Rajapur Mandal, Mahabubnagar Dist.,
Bounded by: East : 30 ft. Road, **West:** Plot No.119, **North:** Plot No.152, **South:** Plot No.137
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

చిరుధాన్యాల సాగుపై అవగాహన

రైతువేదికలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 25: పేట మండలంలోని జాజాపూర్ గ్రామ రైతువేదికలో గురువారం యూత్‌ఫర్‌యాక్షన్, కృషివిజ్ఞాన కేంద్రం, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు చిరుధాన్యాల సాగుపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సీనియర్ శాస్త్రవేత్త త్రయంబక్‌ఖోగరే మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుపై భారతప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, కృషివిజ్ఞాన కేంద్రాల ద్వారా చిరుధాన్యాలపై రైతు సోదరులకు అవగాహన కల్పిస్తూ, చిరుధాన్యాల సాగును పెంపొందించడం ముఖ్యఉద్దేశమన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజేందర్‌కుమార్, బస్వరాజ్, ప్రదీప పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు D. Ashok S/o Kanukappa, age 28 years, Occ: Business, R/o H.No. 3-31/1, Renivatla village, Maddur mandal, Narayanpet Dist. **Applicant / Borrower,** D. Ashok S/o Kanukappa, age 28 years, Occ: Business, R/o H.No. 3-31/1, Renivatla village, Maddur mandal, Narayanpet Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్నయెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీసులో గాని లేదా మా క్లయింట్ ఆఫీసులో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential house bearing H.No.9-8, Assessment No. 776, constructed in plot admeasuring 190.66 Sq. Yrds, having built up area of 739 SFT., (Tin Roof) Situated at Renevatla village, Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Hose of Golla Buggappa, **West:** House of D. Ramulu, **North:** Road & House of MD Ahmed ali Hareen, **South:** Open place of Pedda Thippanna.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు B. Anjaneyulu S/o B. Kurmaiah, age 41 years, Occ: Business, R/o H.No. 7-476/1, Azad nagar, Makthal mandal, Narayanpet Dist. **Applicant / Borrower,** B. Anjaneyulu S/o B.Kurmaiah, age 41 years, Occ: Business, R/o H.No. 7-476/1, Azad nagar, Makthal mandal, Narayanpet Dist.. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్నయెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీసులో గాని లేదా మా క్లయింట్ ఆఫీసులో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential plot bearing No.179-A, constructed in residential plots admeasuring 150.00 Sq. Yrds, out of Sy.No: 42/AA, Situated at Chandapur shivar, Srinivasa colony Block-A, Makthal mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No.178-A, **West:** 25 Feet Road, **North:** 30 Feet Road, **South:** Plot No.180-A.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ఆవోపా ఆధ్వర్యంలో వేసవి శిక్షణ

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 25: పదో తరగతి విద్యార్థులు వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆవోపా నాయకులు సూచించారు. గురువారం జడ్చర్లలోని ఉదయ మెమోరియల్ హైస్కూల్‌లో ఆవోపా ఆధ్వర్యంలో పదో తరగతి అభ్యసించనున్న విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి జోనల్ చైర్మన్ బి. పాండు, రాఘవేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 25 : బీఆర్ఎస్‌లో వివిధ పార్టీల నాయకులు చేరారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి శ్రీ నివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో చేరారు. వీరికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. గులాబీ పార్టీ శ్రేణులు ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కేసీఆర్ బస్సుయాత్రను విజయవంతం చేయాలి

భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, ఏప్రిల్ 25 : తెలంగాణ బాపూ కేసీఆర్ తలపెట్టిన పోరుబాట-బస్సుయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్రంలో కేసీఆర్ రోడ్‌షో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రోడ్‌షో మెట్టుగడ్డ నుంచి ప్రారంభమై గడియారం చౌరస్తా వరకు ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారుకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ నారాయణగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించాలి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 25 : పార్లమెంటు ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కౌకుంట్లలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం

నర్వ, ఏప్రిల్ 25: పాలమూరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించే బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ బస్సుయాత్ర, రోడ్ షోను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఆయాగ్రామాల పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

జేఈఈ ఫలితాల్లో ప్రతిభ విద్యార్థుల ప్రభంజనం

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్స్, ప్రిన్సిపాల్, కళాశాల బృందం

పాలమూరు, ఏప్రిల్ 25 : 2024 జేఈఈ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలోనే ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. జేఈఈ 2024 చరిత్రలో తొలిసారిగా ప్రతిభ కళాశాల విద్యార్థులు ఎల్.ప్రవీణ్ (ఆల్ ఇండియా కేటగిరి ర్యాంక్ 8), కె.స్వర్ణ ఆల్ ఇండియా కేటగిరి ర్యాంక్ 25ను సాధించారు. ఎ.కార్తిక్‌సాగర్ 99.83 పర్సంటైల్, ఎ.గణేశ్ 99.40పర్సంటైల్, బి.అనిరుధ్‌గౌడ్ 98.22 పర్సంటైల్, బి.శ్రీకాంత్ 98.61 పర్సంటైల్ (ఆల్ ఇండియా కేటగిరి ర్యాంక్ 121), వి.శ్రీను 97.62పర్సంటైల్, (ఆల్ ఇండియా ర్యాంక్ 253) ఎ.కార్తిక్‌సాగర్ (ఆల్ ఇండియా కేటగిరి ర్యాంక్ 518), వి.చరణ్‌లాల్ (ఆల్ ఇండియా కేటగిరి ర్యాంక్ 792), కె.అనిల్‌కుమార్(ఆల్ ఇండియా కేటగిరి ర్యాంక్ 1081)ఎ.గణేష్ (ఆల్ ఇండియా కేటగిరి 2134),యం.శివ (ఆల్ ఇండియా కేటగిరి ర్యాంకు 3500),యం.రాము(ఆల్ ఇండియా కేటగిరి 5088),ఎన్.అరుణ్(ఆల్ ఇండియా కేటగిరి ర్యాంకు 6968), బి.అనిరుధ్ గౌడ్ (ఆల్ ఇండియా కేటగిరి ర్యాంకు 7535),సి.కార్తిక్ (ఆల్ ఇండియా ర్యాంకు 8976)సాధించడం జిల్లాకే గర్వకారణం. అలాగే వి.సాయిఈశ్వర్ 96.75 పర్సంటైల్, యం.ఉమేశ్ చంద్ర 95.05పర్సంటైల్, ఎ.హంసిని 94.98పర్సంటైల్, కె.మోనిక 94.78పర్సంటైల్, ఆర్.సాయి ప్రభాస్ 94.65పర్సంటైల్, నాగ సాయిచేతన్ 93.97పర్సంటైల్, కె.విష్ణువర్ధన్‌రెడ్డి 93.14పర్సంటైల్, ఎస్.ఆదిత్య 93.56పర్సంటైల్, జి.ఐశ్వర్య 93.34 పర్సంటైల్, యం.నమిత 93.04పర్సంటైల్, జి.పర్ణిక 92.92 పర్సంటైల్, జి.శ్రీకాంత్ 92.39 పర్సంటైల్, ఆర్.నవ్యశ్రీ 92.21పర్సంటైల్, ఎస్.అరవింద్ 91.60పర్సంటైల్, ఎస్.నిఖిత 91.10 పర్సంటైల్ సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. 55మంది విద్యార్థులు 90పర్సంటైల్స్ కన్నా ఎక్కువ సాధించారు. ఈ ఫలితాల్లో 185 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్(ఐఐటీ) పరీక్ష రాసేందుకు అర్హత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతిభ కళాశాల డైరెక్టర్స్ కె.మంజులాదేవి, వి.లక్ష్మారెడ్డి, వి.విష్ణువర్ధన్‌రెడ్డి, కె.జనార్దన్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు యం.కృష్ణయ్య, ఎస్.వెంకటరామయ్య, ఎస్.వెంకట్‌రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

దోమలవ్యాప్తిని అరికట్టాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 25: దోమల వ్యాప్తి ని అరికట్టడం వలన మలేరియా వ్యాధిని నివారించాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. గురువా రం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప ట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించి మా ట్లాడారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి రాఘవేందర్‌రెడ్డి, డీఐవో శైలజ, పాల్గొన్నారు.

పేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో

ఒకేషనల్ ఫలితాల్లో స్ఫూర్తి కళాశాల జైత్రయాత్ర

విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈవో శ్రీధర్‌సుమన్

పాలమూరు, ఏప్రిల్ 25: ఇంటర్ వోకేషనల్ వి భాగంలో జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ జుట్ల సుదర్శన్‌కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ర్యాంకులు, మార్కులే కాదు విద్యార్థుల నైతిక విలువలు పెంచుకొని జీవితంలో తొందరగా స్థిరపడాలని అన్నారు. ఈ విద్యార్థులను ఇంటర్మీడియట్ విద్యాధికారి డా.శ్రీధర్‌సుమన్ సన్మానించి అభినందించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఫలితాలలో ఎంఎల్‌టీ విభాగంలో ప్రథమ సంవత్సరం నందిని 482, స్నేహ 476, భూమిక 466, ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగం లో నందిని 466, రేణుక 450, ద్వితీయ సంవత్సరంలో వైష్ణవి 947, అంజప్ప 902 మార్కులు సా ధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీధర్, సాయిరాజేశ్, కిషన్‌లాల్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, ఏప్రిల్ 25: జూన్ 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందన్నారు. రాజీ మార్గం ద్వారానే అధిక కేసులు పరిష్కార మయ్యే లా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. డీఎస్పీ లింగయ్య మాట్లాడు తూ లోక్ అ దాలత్‌లో నిర్దేశించిన లక్ష్యంలో 80 నుంచి 90శాతం వరకు కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో న్యాయమూర్తులు శ్రీనివాస్, మహ్మద్ ఉమర్, సయ్యద్ జాకియా సుల్తానా, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్, నాగేశ్వరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ

నేడు పీయూలో సాహిత్యసభ

పాలమూరు, ఏప్రిల్ 25 : పాలమూరు విశ్వవిద్యాలయంలో శుక్రవారం తెలంగాణ వైతాళికులు సురవరం సాహిత్య సభను నిర్వహిస్తున్నట్లు పీయూ ఉపకులపతి ఆచార్య లక్ష్మీకాంత్ రాథోడ్ తెలిపారు. గురువారం ఆయన చాంబర్‌లో సాహిత్య సభకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు సాహిత్యానికి చెందిన ప్రముఖులు జయజయ తెలంగాణ గీత రచయిత అందెశ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొ.కాసిం, విశాంత ఆచార్యులు డా.మసన చిన్నప్ప, మాదిరెడ్డి అండమ్మ, ప్రొ.గోనానాయక్ హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, పీజీ ప్రిన్సిపాల్ డా.చంద్ర కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య, పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **SHABANANJUM** (Old Name), D/o. **ABDUL KHADER**, Qualification B.Com, BED, Designation: Teacher, SGT, shall hence forth be known as **SHABANA ANJUM** D/o. **ABDUL KHADER** for the purpose of correction of wrong entries occurred in school records due to parental mistakes, due to Spelling mistake.

CHANGE OF NAME
I, **MOHD MOKARAMJAH** (Old Name), S/o. **ABDUL RAHMAN,** Qualification MA, BED, Designation: Teacher, Language SA, Hindi, shall hence forth be known as **MOHAMMED MUKARAM JAH** S/o. **ABDUL RAHMAN** for the purpose of correction of wrong entries occurred in school records due to parental mistakes, due to Astrology/Numerology/ Marriage.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజలంతా కేసీఆర్ వెంటే..

- ఉద్యమనేతకు ఘన స్వాగతం పలుకుదాం
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, ఏప్రిల్ 25 : ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గులాబీ దళపతి కేసీఆర్‌నే కోరుకుంటున్నారని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. గత పాలనలో తాగు, సాగునీరు, ఎన్నో సంక్షేమ పథకాలతోపాటు ధాన్యం కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బందులు లేకుండా పాలించిన ఏకైక సీఎం కేసీఆరేనని చాలామంది తనతో చెబుతున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో, ప్రస్తుత పాలనకు ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో అందరూ కేసీఆర్ వెంట నడవడానికి సన్నద్ధమయ్యారని స్పష్టం చేశారు. 'మంచి చేసిన కేసీఆర్ సార్.. మన పాలమూరుకు శుక్రవారం వస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గం నుంచి కనీసం 15వేల మందికి తగ్గకుండా వెళ్లి ఉద్యమ నేతకు ఘన స్వాగతం పలుకుదాం' అని కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

గులాబీదండు కదలాలి

- బీఆర్ఎస్ అధినేతకు స్వాగతం పలకాలి
- రేవంత్ బాధితులు మీ గోస చెప్పుకోవాలి
- పేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, ఏప్రిల్ 25 : మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఉద్యమనేత కేసీఆర్ శుక్రవారం మహబూబ్‌నగర్‌లో రోడ్ షో చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి గులాబీ దండు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి గురువారం ప్రకటనలో కోరారు. శుక్రవారం మధ్యాహ్నం జడ్చర్ల నుంచి పాలమూరుకు కేసీఆర్ బస్సు యాత్ర చేరుకుంటుందన్నారు. పేటలోని 13 మండలాల నుంచి గులాబీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్, అభిమానులు మధ్యాహ్నం 3:30 గంటల వరకు మహబూబ్‌నగర్‌కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రేవంత్‌రెడ్డి చేతిలో మెసపోయిన (కల్యాణలక్ష్మితోతులం బంగారం అందని మహిళలు, మహాలక్ష్మి పథకంలో నెలకు రూ.2,500 అందుకోని వారు.. రైతుబంధు జమ కాని రైతులు.. ఇందిరమ్మ ఇండ్లు అందుకోని వారు.. రూ.2లక్షల రుణమాఫీ అందని రైతులు.. 2లక్షల ఉద్యోగాలు అందుకోని యువకులు, రూ.4వేల పింఛన్ పొందని ఆసరా పింఛన్‌దారులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందుకోని వారు, రూ. 500 సిలిండర్ అందుకోని) వారు హాజరై కేసీఆర్ వద్ద తమ గోస వెలిబుచ్చుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కు లేదు

వడ్వాట్‌లో ప్రచారంలో చేస్తున్న ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మాగనూరు, ఏప్రిల్ 25: ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కులేదని ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ అన్నారు. గురువారం మండలంలోని వడ్వాట్‌లో ఎన్నికల ప్రచారం చేశా రు. ఈ సందర్భంగా అరుణకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ శ్రేణులు ఆమెకు గొర్రెపిల్లను బహూకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎ న్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చని కాం గ్రెస్ పార్టీని నమ్మితే మోసపోతారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కనకరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణ మం డల ప్రధానకార్యదర్శి అశోక్‌గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తాం

మిడ్జిల్, ఏప్రిల్ 25: రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బైరంపల్లి, కంచన్‌పల్లి, దోనూర్, సింగందొడ్డి, వస్పుల్, వల్లభ్‌రావుపల్లి, రాణిపేట, కొత్తపల్లి, లింబ్యాతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. బీజేపీకి ఓటు వేస్తే బురదలో వేసినట్టే అన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, ఎంపీటీసీ గౌస్, వెంకటయ్య, సాయిలు, సత్యంగుప్త, రవి, సత్యంగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల అధికారికి ఫిర్